

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



శుక్రవారం 3 జనవరి 2025    5 పేజీలు


### నూతన సంవత్సరంలో

## జిల్లాను ముందంజలో నిలుపుదాం

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### - జిల్లా పాలనాధికారికి న్యూ ఇయర్ విషెస్ వెల్లువ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నూతన సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు అందరూ సహకరించాలని కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో గురువారం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు జిల్లా పాలనాధికారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తాహెర్ బిన్ హందాన్ నేతృత్వంలో ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గం, రెడ్ క్రాస్ సొసైటీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, బ్రహ్మకుమారీలు తదితరులు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలియజే శారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం (మిగతా 2లో)





### రైతు వ్యతిరేకి

## సీఎం రేవంత్ రెడ్డి

- బేషరతుగా నిబంధనలు లేకుండా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి
- దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా ?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- బోధన్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రైతు వ్యతిరేకి సీఎం రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత అన్నారు. రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన



నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా (మిగతా 2లో)

### ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకసభ్య కమిషన్

## బహిరంగ విచారణ

### - సమగ్ర నివేదిక సమర్పిస్తామని జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

షెడ్యూల్డ్ కులాల్లో ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తో కూడిన ఏక సభ్య కమిషన్ గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో బహిరంగ విచారణ నిర్వహించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారి నుండి వినతులు స్వీకరించి, వర్గీకరణపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. మాలలు, మాదిగలు, జంగములు, చిందులు, బేడ బుడగ జంగములు, బైండ్ల, మంగులతో పాటు వివిధ వర్గాల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ విజ్ఞాపనలు అందజేశారు. బుడగ జంగాలు, బైండ్ల, చిందులు తదితరులు తాము కొనసాగుతున్న వృత్తులు బహిర్గతం అయ్యేలా, సంప్రదాయ వేషధారణతో తరలివచ్చి కమిషన్‌కు



తమ స్థితిగతులను తెలియజేశారు. సామాజిక-ఆర్థిక వెనుకబాటు కారణంగా విద్య, ఉద్యోగాలు తదితర రంగాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రస్తావిస్తూ పలువురు వర్గీకరణ ఆవశ్యకతను నొక్కి చెప్పగా, వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, వర్గీకరణ పేరుతో ఎస్సీలను విభజించడం సబబు కాదని మరికొందరు కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించారు. బహిరంగ విచారణ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన (మిగతా 2లో)

### రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా

## పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ

### - రవాణా శాఖ అధికారి శ్రీనివాస్

**సూర్య కామారెడ్డి**

2లో




### పబ్లిక్ హెల్త్ &మున్సిపాల్ ఇంజనీరింగ్ అధికారులతో

## సమీక్షా నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ అధికారులు &మున్సిపాల్ ఇంజనీరింగ్ అధికారులతో లిఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించడం (మిగతా 2లో)



# రైతు వ్యతిరేకి - సీఎం రేవంత్ రెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)**

ఎమ్మెల్సీ కవిత మాట్లాడు తూ... రైతు భరోసా పథకానికి కూడా దరఖా స్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత... ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడు కున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి... ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ

**(మొదటి పేజీ తరువాయి)**

ఏర్పాట్లు చేసింది. అభిప్రాయాలు వెల్లడించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అంశంపై అన్ని వర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకుని, క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ మేరకు కమిషన్ ఇప్పటివరకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను కలుపుకుని 9 జిల్లాలలో తన పర్యటనను పూర్తి చేసుకుందని, అందరి అభిప్రాయాలను సేకరించామని తెలిపారు. వర్గీకరణ అంశంతో పాటు సామాజిక స్థితిగతులకు సంబంధించి షెడ్యూల్డ్ కులాలకు చెందిన అన్ని వర్గాల వారు ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని ఉమ్మడి జిల్లాలలో పర్యటించి, అందరి అభిప్రాయాలను సేకరించిన మీదట ప్రభుత్వానికి కమిషన్ సమగ్ర నివేదిక సమర్పిస్తుందని తెలిపారు.అంతకుముందు ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహం వద్ద కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డీ.ఎస్.సీ.డీ.ఓ లు నిర్మల, రజిత తదితరులు స్వాగతం పలికారు. ఏకసభ్య కమిషన్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెంట రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు శ్రీధర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# విద్యరంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

## - మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి - అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**సూర్య ఎల్లారెడ్డి**

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేస్తానని కరీంనగర్ - అదిలాబాద్ -నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. గురువారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో పలువురు పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంధాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తాననిఅన్నారు.. పట్టభద్రుల సంక్షేమానికి , ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్థంగా సేవ చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు..తనను భారీ మెజారిటీతో గెలిపించాలనికోరారు . ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు



మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్నలానిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు. .నిరు ద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యజమా న్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు.. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ రూపక ల్పనలో భాగస్వామ్యం అవుతూ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేసే విధంగాకృషి చేస్తానని పేర్కొన్నారు .. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో లి%ఎడీ= వ-జూూూజూ%లి ద్వారా ఆన్ లైన్ లో వీడియో క్లాసెస్ , టెస్ట్ పేపర్లు,స్టడీ మెటీరియల్ ను అందచేయడం జరుగుతుందని.. ఈ యాప్ ను డౌన్ లోడ్ కోసం లిక్యూ ఆర్ కోడ్ లి ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ...రానున్న రోజుల్లో గ్రంధాల యాల్లో,బీసీ స్టడీ సర్కిల్ లో తన వంతుగా మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు.. ఎమ్మెల్సీగా గెలిచినా తరువాత నిరుద్యోగ యువత కోసం ప్రతి జిల్లా కేంద్రంలో %ఎచీ=% ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని తెలిపారు..రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఎంపీడీవో

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని గురువారం ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహ ప్రాంగణాన్ని పరిశీలించి మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. వసతి గృహంలోని స్టాక్ రూమ్ ను పరిశీలించి నిత్యవసర వస్తువులపై ఎక్స్ పైర్ తేదీలను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలను వండి అందించాలని సూచించారు. ఎంపీడీవో వెంట బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, వసతి గృహ సిబ్బంది ఉన్నారు.

# నూతన సంవత్సరంలో జిల్లాను ముందంజలో నిలుపుదాం

**(మొదటి పేజీ తరువాయి)**

కావాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను మరింత సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

**విద్యార్థుల కోసం దుప్పట్లు, నోట్ బుక్కులు అందజేత**

కాగా, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన అధికార, అనధికార ప్రముఖులు, వివిధ సంఘాల వారు అందించిన దుప్పట్లు, నోట్ బుక్కులు, ఎగ్జామ్ ప్యాడ్లు , పెన్నులను స్వీకరించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, వాటిని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అందజేస్తామని అన్నారు. పూల బొకేలు, శాలువాలకు బదులుగా పేద విద్యార్థులకు అందించేందుకు వీలుగా బ్లాంకెట్లు, నోట్ బుక్కులు తేవాలని కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి విశేష స్పందన లభించింది. పాలనాధికారిని కలిసేందుకు వచ్చిన వారందరు పెద్ద ఎత్తున దుప్పట్లు, నోట్ బుక్కులు తీసుకురాగా, కలెక్టర్ వాటిని వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు తోడ్పాటును అందించిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వసతి గృహాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రస్తుత చలికాలం బారి నుండి రక్షణ పొందేందుకు దుప్పట్లు ఉపయుక్తంగా నిలుస్తాయని పలువురు హర్షం వెలిబుచ్చారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి**

రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో సందర్భంగా గురువారం రోజున కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ చేతుల మీదుగా కరపత్రాలు పోస్టర్ల లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సావాసల్లో సందర్భంగా తగిన జాగ్రత్తలతో మాసోత్సవాల్లో తమ వాహనాలను నడపాలని ఆయన సూచించారు. రోజు మనం చూస్తూనే ఉన్నాం ఈరోజు యాక్సిడెంట్ జరగని రోజు అంటూ లేదు అలా కాకుండా వాహన దారులు తగిన జాగ్రత్తలతో వాహనాలను నడపాలని కోరారు.జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా గురువారం రోజున స్థానిక చైతన్య విద్యానికేతన్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీఅధికారి జంగిటి శ్రీనివాస్ రెడ్డి తోపాటుసహాయ మోటర్ తనిఖీ అధికారులు ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ లు హోమ్ గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ హెల్త్ ,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే

**(మొదటి పేజీ తరువాయి)**

జరిగింది. అమృత్ 2 పథకం కింద నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మ్యాన్ హోల్స్ పనులు త్వరతగతిన పూర్తి చేయాలనీ సూచించారు. వాటర్ వర్క్స్, వాటర్ ట్యాంక్ ల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలని ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు.అమ్మ వెంచర్ లో బ్రిడ్జ్ నిర్మాణం అయినప్పటికీ చిన్న చిన్న మైనర్ వర్క్ ఉండటంతో ప్రారంభానికి నోచుకోపోవడం పై అసహనం వ్యక్తం చేసారు త్వరతగతిన పనులు పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. TUFIDC ఫండ్ ద్వారా వచ్చిన 60 కోట్లు,డివిజన్ కి కోటి రూపాయలు త్వరతగతిన టెండరింగ్ ప్రక్రియ పూర్తి చేసి నాణ్యతతో కూడిన సీసీ, డ్రైనేజీ, కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రజాఅవసరాలకు అనుగుణంగా చేపట్టే పనులు అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అండ్ ఇంజనీరింగ్ తిరుపతి రెడ్డి గారు,నగేష్, సిబ్బంది లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లా సర్వేను వేగ వంతం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సాయిలు తెలిపారు. గురువారం మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కలిసి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేసినట్లు తెలిపారు. గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవడంతో వాటిని నమోదు చేసేందుకై మండలంలోని కార్యదర్శులతో ప్రత్యేకంగా సర్వే నమోదు ప్రక్రియను చేపట్టాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వేగవంతం చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరం

**సూర్య, బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్లోని విద్యుత్ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరాన్ని వి. రవి కుమార్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్ ప్రారంభించారు. రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క సొసైటీ సహకారంతో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి అతిథులుగా ఆర్ రవీందర్ ఎస్ సి ఆపరేషన్, నిజామాబాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి మహత్తర కార్యక్రమామైన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది రక్తదానం అంటే మరొకరికి ప్రాణదానం ఇట్లాంటి కార్యక్రమాన్ని విద్యుత్ ఉద్యోగులు ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ప్రతి మూడు నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. నూతన సంవత్సరం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు



చేయడం అభినందనీయం. అందరికీ ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ తిథులు ఆర్ రవీందర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ తలసీమియా బాధితులకు అందిస్తున్న సేవలు అభినందించారు. మేము ఈ రక్తదాన శిబిరాన్ని విద్యుత్ ఉద్యోగులు తలసీమియా బాధితుల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఏ ఒక్కరు కూడా రక్తం లేకుండా బాధపడకూడదు, అని ఒక ఉద్దేశంతోనే ఈ రక్తదాన శిబిరాలు విద్యుత్ ఉద్యోగు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా 34వసారి రక్తదానం చేస్తున్న ఏఈ నాయిని కృష్ణను అభినందించారు. డి ఈ ఎండి ముక్తార్ నాయిని కృష్ణ ఏ ఈ, ఏ ఏ ఓ శివాజీ గణేష్ ముందుగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడి ఈ తోట రాజశేఖర్, బసవేశ్వర రావు బోధన్ డివిజన్ చైర్మన్, ఏడీ ఈలు నగేష్ కుమార్, ప్రభాకర్, విద్యుత్ ఉద్యోగుల నాయకులు హైమద్ పాషా, పెంటయ్య చారి, నాయని కృష్ణ, కళ్యాణ్, సాయిబాబా, రమాదేవి, రెడ్ క్రాస్ ప్రతినిధులు కరిపే రవీందర్, వై శ్రీనివాసరావు, సూర్యనారాయణ, ఏ ఇ లు, సబ్ జూనియర్లు, ఫోర్ మెన్లు, లైన్మెన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ రోజు రక్తదాన శిబిరంలో 65 మంది రక్తదానం చేశారు.

# హమాలీల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వీఎల్ నరసింహారెడ్డి**

**సూర్య కామారెడ్డి**

సివిల్ సప్లై యమలీల న్యాయమైన కోరికలను అమలు చేయాలని రాష్ట్ర నాయకులు వివిఎల్ నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘం. సివిల్ సప్లై అమాలి. కార్మికుల కార్మికుల సమ్మె కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రెండో రోజుకు చేరిన సివిల్ సప్లై హమాలీల సమ్మె. కామారెడ్డి జిల్లా ఆర్డిఓ ఆఫీస్ ముందు సమ్మెలో భాగంగా ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వివిఎల్ నరసింహారెడ్డి జిల్లా అధ్యక్షులు పి బాల రాజు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలు గత మూడు సంవత్సరాలుగా ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని న్యాయమైన డిమాండ్ల కోసం



ఆందోళన చేస్తున్న గత ప్రభుత్వము ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారన్నారు గతంలో చర్చల ద్వారా 26 రూపాయల నుండి 29 రూపాయలకు క్వింటాల్ కు పెంచడం జరిగింది. మరియు జీవోను వెంటనే విడుదల చేయాలని పెంచిన అమలు రేట్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కార్మికులకు కామారెడ్డి జిల్లాలో సొంత గోదాములు నిర్మించాలని కార్మికులకు ఎస్ఐ సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు కనీసపించెను 10000 ఇవ్వాలని ప్రమాదం జరిగి చనిపోయిన కార్మికునికి 10 లక్షలు ఇవ్వాలని అలాగే కార్మికుడికి పని భద్రత ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసి కనీస వేతనం ఎగుమతి దిగుమతి 29 రూపాయలు చెల్లించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బీరయ్య, గంగరాజు, సంపత్, రాజశేఖర్, భీమయ్య, బాజీ, కృష్ణ, శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్, ప్రసాద్, బాలమల్లు, ఎల్లేశం, సాయిలు, పద్మ మరియు ఈ సమ్మెకు సంఘీభావంగా ఏఐటీయూసీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్, మున్సిపల్ నాయకులు రాజిరెడ్డి పాల్గొన్నారు.

## కందకుర్తి త్రివేణి సంగమాన్ని సందర్శించిన అడిషనల్ డిసిపి

**సూర్య రెంజల్**



తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైనటువంటి త్రివేణి సంగమ గోదావరి పరివాహక ప్రాంతాన్ని జిల్లా అడిషనల్ డిసిపి బసవ రెడ్డి పరిశీలించారు. గురువారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి పరివాహక ప్రాంతాన్ని మరియు పుష్కర ఘట్లను పరిశీ లించారు. మూడు నదుల కలయిక ప్రాంతం కావడంతో ఎంతో విశిష్టత కూడిన గోదావరి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. పుష్కర ఘాట్లను పరిశీ లించారు. నది ఒడ్డున ఉన్న శివాలయంలో పూజలను చేపట్టారు. ఆయన వెంట బోధన్ ఎసిపి శ్రీనివాస్, రెంజల్ ఎస్సై సాయన్న, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లెప్రసీ వ్యాధి కుటుంబాలను తనిఖీ చేసిన జిల్లా అధికారిని

**సూర్య రెంజల్**



లెప్రసీ వ్యాధికి గురైనటువంటి కుటుంబాలను జిల్లా లేప్రోసి నియంత్రణ జిల్లా ఇన్చార్జ్ అధికారిని భార్గవి తనిఖీ చేశారు. గురువారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామంలో ఇటీవల నమోదు అయినటువంటి లెప్రసీ వ్యాధికి గురైనటువంటి కుటుంబాలను తనిఖీ, చేసి పరిశీలించారు. గ్రామంలో నమోదైన లెప్రసీ కేస్ కుటుంబాలను నేరుగా వెళ్లి పరిశీలించి వారి యొక్క వివరాలను తెలుసుకున్నారు. పేషంట్లకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులను అందించడం జరుగుతుందన్నారు. ఇటువంటి భయాందోళనలకు గురికకుండా ఉండాలని, వ్యాధులు త్వరగానే తగ్గిపోతాయని అన్నారు. ఆమె వెంట జిల్లా టిబి కోఆర్డినేటర్ రవి గౌడ్, డాక్టర్ లు వినయ్ కుమార్, సహిస్తా ఫిర్దోస్, ఆరోగ్య విస్తరణ అధికారి రవీందర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల విద్యా బోధన తీరును పరిశీలించిన తహసిల్దార్

**సూర్య రెంజల్**



మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలోని విద్యార్థుల విద్యా బోధన తీరుపై రెంజల్ తహసిల్దార్ శ్రవణ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థులకు జరుగుతున్నటువంటి తరగతుల మరియు విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో, విద్యార్థులకు ఎంతవరకు సబ్జెక్టులు పూర్తయ్యాయని, విద్యార్థులకు విద్యా బోధన పరితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్నటువంటి మెనూ ప్రకారం భోజనాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట సిబ్బంది, ఉపాధ్యాయురాలు ఉన్నారు.

## SC లో మన్నె (44) కులం సమాజంలో గుర్తింపుకై మా యొక్క పోరాటం

**సూర్య రాజంపేట**



రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఎస్సీ వర్గీకరణ సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ సభ్యులు ఈరోజు నిజాంబాద్ జిల్లాకు రావడం జరిగింది మా మన్నె(44)కులం సమాజంలో గుర్తింపు అయ్యేవిధంగా, మా యొక్క జనాభా ప్రతిపాదికన దామాషా పద్ధతిలో రోలా రిజర్వేషన్ ప్రకారం మా శాతం కేటాయించి మా యొక్క అవకాశాలకు హక్కులకై ప్రభుత్వం కృషి చేయాలని సమాజంలో ఉన్నవారికి గుర్తింపుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిజాంబాద్ ఏక సభ్య కమిషన్ సభ్యుల గార్లకు లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం అన్ని జిల్లాలలో రాష్ట్రస్థాయిలో జరుగుతుంది అంతరించిపోతున్న, మరుగున పడిపోతున్న కనుమరుగై పోతున్న, మా మన్నె కులం బతికించి భావితరాల భవిష్యత్తుకు గుర్తింపు తెచ్చే విధంగా ప్రయత్నాలు నిత్యం కొనసాగుతాయి అని మన్నే కులం సభ్యులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బాలయ్య, నాగభూషణం, మల్లేశం, సాయిలు, నవీన్ ఇతరులు ప్పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- మద్యం సేవించిన వారితో ప్రతిజ్ఞ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు**

**సూర్య కామారెడ్డి**




జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కల్పించారు. పలువురు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపించిన వారిని పట్టుకుని వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు ఇకముందుమద్యం సేవించి వాహనాలను నడపబమని ఒకవేళ వాహనాలు నడిపిన యెడల చర్యలకు బాధ్యులమని ట్రాఫిక్ నియమ నిబంధనలకు తాము ఎప్పుడు వ్యతిరేకంగా ఉండబోమని వాహనానికి సంబంధించిన అనే పత్రాలుతోపాటు ఇన్సూరెన్స్ హెల్మెంట్ తో పాటు వాహనంపై ఇద్దరు మాత్రమే ప్రయాణించే విధంగా తాము నడుచుకుంటామని ఈ సందర్భంగా పోలీసుల ముందు ప్రతిజ్ఞ చేయించారు. పట్టణంలో తనిఖీలలో భాగంగా కేసులు నమోదు అవుతున్నాయని ఎస్ ఐ మహేష్ తెలిపారు.

## టీఎన్జీవో నాయకులకు సన్మానం

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ ఐకేపీ మండల సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన భీమ్‌గల్ టీఎన్జీవో యూనిట్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పురస్తు నరేష్‌లను ఎంపిడిఓ సంతోష్ కుమార్, మండలం ఐకేపీ,సమాఖ్య ఉద్యోగులు, గ్రామ సమాఖ్య వివోఏలు అందరు కలిసి వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కుంట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పురస్తు నరేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు నాశెట్టి సుమన్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో భీమ్‌గల్ యూనిట్‌లోని 9 మండలాలకు చెందిన ఉద్యోగుల సమక్షంలో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భీమ్‌గల్ యూనిట్ అన్ని శాఖల ఉద్యోగులకు వారు ధన్యవాదాలు తెలిపారు. యూనిట్‌లోని ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చిన జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రవీందర్, సీసీలు గంగసాయిలు,గడాల రఘుపతి, భాస్కర్, గంగాధర్, సుమలత, లలిత, గణేష్, ముత్యం, మండల సమాఖ్య అధ్యక్షులు కావ్య, లక్ష్మి, గ్రామ సమాఖ్య వివోఏలు పాల్గొన్నారు.

## చేతికి సంకెళ్లు పెట్టుకొని సమగ్ర సర్వ శిక్ష ఉద్యోగుల నిరసన

**- సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్**

**- కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన**

**సూర్య కామారెడ్డి**



విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కామారెడ్డి మున్సిపల్ ఎదుట నిర్వహిస్తున్న దీక్ష శిబిరంలో చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు. గత 15 సంవత్సరాల నుండి కాంట్రాక్టు ప్రాతిపదికన చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. తమ న్యాయమైన కోరికలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న తమను రెగ్యులర్ చేయలేకపోవడంతో ఆందోళన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా కామారెడ్డి జిల్లా సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు కామారెడ్డి జిల్లా కేంద్రంలో చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు వాసంతి, లక్ష్మణ్, లింగం, నర్సింలు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కామారెడ్డి**

దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామంలో గురువారం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం గౌడ సంఘం నాయకులు తెలిపారు.గౌడ సంగం గౌరవ అధ్యక్షులు కె పి రామగౌడ్,కె. లక్ష్మీనారాయణ గౌడ్, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన కమిటీ వారు తెలిపారు. అధ్యక్షులుగా ఎన్సిసి సిద్ధ గౌడ్, ఎం అనిల్ గౌడ్, కోశాధికారిగా కే నీలం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ పవన్ గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఇందులో మాజీ అధ్యక్షులు కే తిరుపతి గౌడ్, కే సురేష్ గౌడ్,కే లక్ష్మణ్ గౌడ్, ఏసీ రామ గౌడ్,ఎం శిరీష్ గౌడ్, ఏ నారా గౌడ్,, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలను వెంటనే మంజూరు చేయాలి

## - మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన ఏఐటియుసి అధ్యక్షులు బాలరాజ్

**సూర్య కామారెడ్డి**



మున్సిపల్ కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ స్పందనకు వినతి వినతి పత్రాన్ని అందజేసినట్లు ఎ ఐ టీ యూసీ జిల్లా అధ్యక్షులు బాలరాజ్ తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పిబాలరాజ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు మూడు నెలల వేతనాలు ఇవ్వాలని అలాగే 2 ఏరియర్స్ ఇవ్వాలని చెప్పి కమిషనర్ గారికి విన్నది పత్రం ఇవ్వడం జరిగింది. కామారెడ్డి మున్సిపాలిటీలో దాదాపు 30 సంవత్సరాలు పైగా సానిటేషన్, నీటి సరఫరా, ఎలక్ట్రిషన్ విభాగాలలో దాదాపు 380 మంది కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్నారు గత అక్టోబర్ నెల నుండి డిసెంబర్ వరకు మూడు నెలల వేతనాలు పారిశుధ్య కార్మికులకు రెండు నెలల వేతనాలు ఇవ్వాలని కానీ కార్మికులకు ఇప్పటివరకు కూడా వేతనాలు ఇవ్వకుండా బడ్జెట్ లేదంటున్నారు. కార్మికులు అర్థాకలితో అలమటించిపోతున్నారు విధులు నిర్వహిస్తున్న బీద కార్మికులకు పట్ల ఎలాంటి కనికరం లేక రికార్డుతే కానీ డొక్కా నిన్ననే పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని గతంలో కూడా అనేకమార్లు అధికారులకు మొరపెట్టు కున్న ఫలితం శూన్యం బకాయిపడిన వేతనాలు వెంటనే చెల్లించాలని అలాగే మున్సిపల్ లో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులు స్కిల్ నాన్ స్కిల్డ్ కార్మికులకు కూడా వేతనాలు ఒకే విధంగా ఇస్తున్నారు అని వారన్నారు. అదేవిధంగా గ్రూపుల ద్వారా కాకుండా కార్మికుల అకౌంట్లో డబ్బులు వచ్చే విధంగా చేయాలనీ అలాగే అందరికీ పని చెప్పే విధంగా ఉండాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని లేకుంటే విధి లేని పరిస్థితులలో మెరుపు సమ్మెకు వెళ్తామని ఏఐటీ యూసీగా డిమాండ్ చేస్తున్నాం. కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం 2021 లో తీసుకొచ్చిన జీవో నెంబర్ 60 అమలు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర నాయకులు వీఎల్ నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్ దశరథ్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు రాజిరెడ్డి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జి రాజు, ఆర్ లక్ష్మణ్, కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ

**సూర్య - నవిపేట్**



మండలంలోని మోకన్ పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు కొరకు గతంలో బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సమావేశం ఏర్పాటు చేసి సంఘ సభ్యుల వివరణ కోరగా సభ్యులందరూ ఏకాబి ప్రాయముతో బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో విలినమైనటువంటి మోకన్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని వేరు చేయాలని పాలకవర్గ సభ్యులు,రైతులు తిర్మాన ప్రతిపాదనలను పంపినారు. ఈ ప్రతిపాదనలను ఆమోదిస్తూ వేరు చేయాడానికి ప్రభుత్వం అనుమతించడంతో గురువారం రోజు జిల్లా సహకార ఆదికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బినోల పాలకవర్గ సభ్యులు పాల్గొని గతంలో విలినమైన మోకన్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిదిలోని గ్రామాలను వేరు చేసి యాథావిదిగా సంఘ ఏర్పాటు చేసుకొనుటకు ఏకాభ్రిపాయం తెలియజేయడంతో పాటు జిల్లా సహకార ఆదికారి కి సంఘ ఆర్థిక స్థితిగతుల మరియు తదితర వివరాలను అందజేయడం జరిగింది. ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి పంపి తోంద రలోనే సంఘం ఏర్పాటుకు తగు చర్యలు తిసుకుంటామని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు,ఊపాధ్యక్షులు ఖాజా ఆశమెద్దిన్,పాలకవర్గ సభ్యులు, విజయ్, ఆంజాగౌడ్, గంగాదర్, బాల్ చందర్,రమణ రావు,నవిన్ రావు,బేగారి గంగాదర్, సంపూర్ణ, సీఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గండ్ర వెంచర్‌లో దేవాదాయ భూమి గుర్తింపు

**సూర్య మాక్లూర్**



గండ్ర వెంచర్‌లో దేవాదాయ భూమిని అధికారులు గురువారం గుర్తించారు. మండలంలోని మాణిక్ భండారు గ్రామంలో గల గండ్ర వెంచర్లో దేవాదాయ భూమిని అక్రమంగా కబ్జా చేసి వెంచర్ నిర్మించడం జరిగింది. రెండవ డివిజన్ కార్పొరేటర్ రాయ్ సింగ్ పలు మార్లు అధికారులకు పిర్యాదు చేయడం వల్ల దేవాదాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ కమిషనర్ శ్రీరామ్ రవీందర్ కబ్జాకు గురైన దేవాదాయ భూమిని గుర్తించారు. దేవాదాయ భూమిని కబ్జా చేసిన వెంచర్ నిర్వాహకులపై చర్యలు తీసుకొని దేవాదాయ భూమిని స్వాధీనం చేసుకుంటామని ఇంచార్జి అసిస్టెంట్ కమిషనర్ శ్రీరామ్ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కిషోర్,సుమన్,లక్ష్మణ్,మండల సర్వేయర్ కిషన్ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,కార్పొరేటర్ రాయ్ సింగ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయొద్దని వినతి

**సూర్య ఇందూర్**



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన లితెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషన్ ఏక సభ్య కమిషన్ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ శమీమ్ అక్తర్‌కి ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ చేయవద్దని జాతీయ మాలల ఐక్య వేదిక నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నీలగిరి రాజు వినతి పత్రం అందజేశారు. రాజు మాట్లాడుతూ వర్గీకరణకు వ్యతిరేకం అని ABCDగా వర్గీకరించుట వలన SC అందరు విచ్చిన్నం అవుతారని దళితులు కలిసి ఉంటే రాజ్యాధికారం సాదించావ చ్చాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పులి జైపాల్, గైని మహేందర్, గైని దయసాగర్‌లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# నూతన పాత్రికేయుల ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఆధ్వర్యంలో ఎస్సై అనిల్ రెడ్డికి శాలువాతో సన్మానం

**సూర్య కమ్మర్పల్లి**



కమ్మర్ పల్లి మండల కేంద్రంలో నూతన పాత్రికేయుల ప్రెస్ క్లబ్ కార్యవర్గ అధ్యక్షులు పురుషోత్తం ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజున స్థానిక కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి ని పోలీస్ స్టేషన్లో ఎస్సై ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలవుతో సత్కరించినా అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.కాసేపు ఎస్సై మరియు పత్రికేయుల మధ్య కమ్మర్ పల్లి మండల అన్ని గ్రామాల పైన పలు సమస్యల పరిస్కార మార్గం పైన మాట్లాడుకోవడం జరిగింది. నూతన ప్రెస్ పాత్రికేయులు పోలీస్ బృందంతో ఎలాంటి సమస్య లేకుండా మంచి స్నేహ పూర్వకంగా సహకరిస్తున్నారని తెలపరు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు కార్యదర్శి సాజిత్, సహ కార్యదర్శి లింగమూర్తి, కోశాధికారి మాసం రాకేష్, సీనియర్ సలహాదారులు ఎనుగందుల శశిధర్, బొడ్డు శంకర్ సమాచార ప్రతినిధి అమీర్ పాల్గొనడం జరిగింది.

# కలెక్టర్ కార్యాలయ సిబ్బందిపై టోల్ ప్లాజా కార్మికుల దాడి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు.వివరాల్లోకి వెళితే బుధవారం రాత్రి జిల్లా అదనపు కలెక్టర్ సిసి రాజశేఖర్ తన సొంత వాహనంలో హైదరాబాద్ వెళుతుంటే బ్యాటరీ లోపంతో టోల్ ప్లాజా సమీపంలో నిలిచిపోయింది.దీంతో కారును పక్కకు పెట్టి మెకానిక్ వద్దకు వెళ్లి వచ్చేసరికి కారుకు సంబంధించిన డోరును ఓపెన్ చేయడమే కాకుండా తమపై సిబ్బంది దాడి చేశారని రాజేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో టోల్ ప్లాజా సిబ్బందిపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**సూర్య కామారెడ్డి**





కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ Traditional పలు విభాగాల అధిపతులు జిల్లా కలెక్టర్ ఆశీష్ సన్వాన్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులుతమ విధులను మన తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని అందుకు సంబంధించిన ప్రజల యొక్క సమస్యల పట్ల సానుకూల వాతావరణంలో ఆయన కోరారు. అంతేకాకుండా సమయపాలన పాటించి కార్యాలయ సిబ్బందికి అందుబాటులో ఉండాలని సూచించారు. విసిట్ చేసినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి జిల్లా పర్యటనలకు వెళ్లాలని సూచించారు. నూతన సంవత్సర సందర్భంగా అందరూ కలిసి కట్టుగా ఈ జిల్లాను ముందుకు నడిపించాలని ఆయన కోరిక కోరారు.



పలువురు అధికారులు కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి వెళ్లి బొకేల తో సీట్లతో కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పలువురు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మానవ దృక్పథాన్ని చాటుకున్న కమ్మర్ పల్లి తహసిల్దార్ మరియు సిబ్బంది

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి గురువారం రోజునా సేవా దృక్పథాన్ని చాటుకున్నారు, గత ఏడాది సంవత్సరం 2024 బై బై చెప్తూ 2025కు స్వాగతం పలుకుతూ స్థానిక తహసిల్దార్ మరియు సిబ్బంది అందరూ కలిసి తలా కొంత డబ్బులు పోగు చేసి చలి తీవ్రతను తట్టుకునేందుకు వాడుకునే సుమారు 33 చలి దుప్పట్లను కొని నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి జిల్లా సమీకృత కార్యాలయం వెళ్లే ముందు శాలువలు పుష్పగుచ్చాలు కాకుండా ఇలా వినూత్న ప్రయత్నంగా సిబ్బంది అందరి సహకారంతో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు పంచడానికి సిబ్బంది అంతా కూడా తలకొంత డబ్బులు వేసి చలి దుప్పట్లను కలెక్టర్‌కి అందజేసి అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి తహసిల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తడి- పొడి సాగుపై అవగాహన కార్యక్రమం

**సూర్య కమ్మర్‌పల్లి**



వరిలో తడి-పొడి సాగుపై అవగాహన కార్యక్రమం గురువారం రోజున కమ్మర్ ర్పల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి సాగులో ఏ డబ్ల్యు డి ఆల్టర్నేట్ వేట్టింగ్, డ్రయింగ్ పద్ధతి విధానం గురించి వరి పొలంలో డెమో శిక్షణ ఇవ్వడం జరిగింది. మండల ఏవో రమ్యశ్రీ మాట్లాడుతూ నీటిని ఆదా చేసుకుని ఈ పద్ధతిని రైతుల అలవర్చుకుంటే బాగుంటుందని తెలపడం జరిగింది. ముఖ్యంగా వరిలో కలుపు తొలగించుకున్న తర్వాత పొట్ట దశ వరకు ఉన్న సమయంలో ఎక్కువ నీరు అవసరం ఉండదు కాబట్టి తడి పొడి విధానం పాటించాలి దీనివల్ల నీరు వృధా అవ్వకుండా యాసంగిలో చివరి దశకు నీరు పొలానికి అందించవచ్చు ఈ పద్ధతిలో 30cm ఉన్న పివిసి పైపుకు 15 సెంటీమీటర్ల దాకా రెండు సెంటీమీటర్ ఎడంలో రంధ్రాలు చేసుకొని ఒక జల్లెడలాగా తయారు చేసుకోవాలి. దీనిని పొలం గట్టునుండి మీటర్ దూరంలో అమర్చుకొని పీవీసీ పైపులు నీరు 15 సెంటీమీటర్ల కిందకు పడిపోయినప్పుడు నీటిని అందించాలని రైతు గమనించాలి ఈ పద్ధతిని పాటిస్తే దోమపోటును కూడా నివారించవచ్చు అధిక దిగుబడి పొందవచ్చు అనంతరం రైతులకు ఏ డబ్ల్యు డి పైపులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఏవో రమ్యశ్రీ ఏఈఓ ఫౌండేషన్ ప్రతినిధులు చింత శ్రీనివాస్ మహేందర్ గ్రామ రైతులు సంజీవ్,రమేష్, ఎర్రన్న లింబన్న,ప్రవీణ్,బుచ్చన్న సాయన్న గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నకిలీ మొక్కజొన్న విత్తనాలతో చిత్తైనా రైతన్న

**- మండలంలో మొలకెత్తని మొక్కజొన్న -డీలర్‌ను ప్రశ్నిస్తే రైతులపై దురుసు సమాధానం**

**సూర్య- బిక్కనూర్**

నకిలీ మొక్కజొన్న విత్తనాలతో రైతులు మోసపోయిన ఘటన మండలంలోని తిప్పాపూర్ లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతులు గత నవంబర్ నెలలో సిరి రైడర్ కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను ఆ సంస్థ డీలర్ వద్ద కొనుగోలు చేశారు. మొక్కజొన్న పంట వేసి నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు మొలక ఎత్తకపోవడంతో రైతులు ఆందోళన చెంది సంబంధిత డీలర్ కు ఫోన్ చేస్తే దురుసుగా మాట్లాడుతూ ఏమి చేసుకుంటారో చేసుకోండి అని డీలర్ శ్రీనివాస్ సమాధానం చెబుతున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 15 ఎకరాలలో లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి నకిలీ విత్తనాల వల్ల డబ్బులతో పాటు పంటకాలం నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విత్తనాలు విక్రయించిన డీలర్ పై మరియు సంస్థ పై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.



### 40 వేలు నష్టపోయా

**- రైతు నర్సారెడ్డి**

తాను నవంబర్ నెలలో మొక్కజొన్న పంట కోసం డీలర్ వద్ద మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేశానని విత్తనాలతో సహా దున్నకాలకు సుమారు 40 వేల రూపాయలు నష్టపోయాయని, వ్యవసాయ అధికారులు సంబంధిత డీలర్ వద్ద తమకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### నాలుగు ఎకరాలలో పంట వేస్తే పూర్తిగా నష్టపోయా

**- రైతు భాస్కర్ రెడ్డి**

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన రైతు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ మొక్కజొన్న విత్తనాల వల్ల తాను తీవ్రంగా నష్టపోయానని, మొక్కజొన్న పంట నెల గడచిన మోలవకపోవడంతో సుమారు 50 వేలు నష్టపోయి ప్రస్తుతం వరి పంట కోసం మొక్కజొన్న వేసిన పంటను దున్నానని, అప్పులు చేసి విత్తనాలను కొనుగోలు చేస్తే నకిలీ విత్తనాలు అంటగట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## బారస పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కె సి అర్ విప్లవాత్మకమైన నిర్ణయంతో నాగిరెడ్డి పెట్ మండలంలోని మాల్తుమ్మెద శివారులో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిన విషయం తెలిసిందే కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో మాత్రం నిర్లక్ష్య ధోరణికి గురై కళాశాలను ఎత్తివేసే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని భరాసా పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ గుప్తా తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు ఈసందర్భంగా గురు వారం , విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్షం చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఐ టి ఐ కళాశాలను తరలించే ప్రయత్నం చేస్తే బరాసా పార్టీ తరపున ఉన్నతాధికారులతో చర్చించి ఎత్తివేసే ప్రయత్నం విరమించిన విషయం గుర్తుచేశారు మళ్లీ ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యంతో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను తరలించి కుట్ర చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు అదే నిజమైతే మాత్రం బరాస పార్టీ తరపున త్వరలోనే కళాశాల సందర్శన కార్యక్రమం చేపడుతామని అప్పుడు అందులో ఉన్న లోపాలపై మరో ఉద్యమం చేపడుతామని ఆయన హెచ్చరించారు ప్రస్తుతం కళాశాల పరిస్థితిపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు అభివృద్ధిలో నియోజకవర్గం దూసుకుపోతోందని చెప్పుకునే పాలకులు దీనిపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు కార్యక్రమం లో బరసా మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటి చైర్మన్ ఎగుల నర్సింలు, రాము, సురేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాలంతో కలిసి నడుద్దామ్..... జిల్లా జడ్జి కినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్

**సూర్య ఇందూర్**



భూతకాలాన్ని ,వర్తమాన కాలంతో సరిచూసుకుని భవిష్యత్ కాలంతో కలిసి నడవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. నిజామా బాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగ న్ మోహన్ గౌడ్, ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పాల్,కోశాధికారి దీపక్ లు నూతన సంవత్సరం శుభవేళ పూలమాలలు, మిఠాయిలు తనకు అందజేసిన సందర్భంలో మూడేళ్ళ పదవి కాలంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుల సహాయ, సహకారాలు మరువలేనివని తెలిపారు.బార్ అండ్ బెంచ్ మధ్య నెలకొన్న తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు నూతన సంవత్సరాధితో పయనిద్దామని ఆమె అన్నారు. బార్ అండ్ బెంచ్ నెలకొల్పిన సంప్రదాయాలను కొనసాగిస్తామని బార్ అధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు.

**న్యాయవాది రాజ్ వీర్ మృతికి నివాళి.....**

ఆర్మూర్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది రాజ్ వీర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తు బార్ తీర్మానం చేసినట్లు అధ్యక్షుడు జగన్మోహన్ తెలిపారు. రెండు నిమిషాలు మౌనం పాటించి,నివాళిగా ఘటించారు.

## శబరిమల అన్నదానానికి ఇందూర్ అయ్యప్పల సహకారం

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**



భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఇందూర్ నగర శాఖ ఆధ్వ ర్యంలో శబరిమలలో నిర్వహించే అన్న దానానికి సంబ ంధించిన సామాగ్రి వాహనం నాందేవాడ ఛత్రపతి హనుమాన్ ఆలయం నుండి శబరికి బయలుదేరుతున్న వాహనాన్ని లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ లి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో శబరిమల నిలకల్ ప్రాంతంలో జనవరి 7తేదీ నుండి 14తేదీ వరకు నిర్వహించే మహాఅన్నదాన కార్యక్రమానికి ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో 101 క్వింటాల బియ్యం, పప్పుదినుసులు, నూనె,మొత్తం దాదాపు 9 లక్షల విలువైన వంట సామాగ్రి వాహనాన్ని శబరికి పంపడం జరిగిందన్నారు.దేశ వ్యాప్తంగా శబరిమలకు విచేస్తున్న అయ్యప్పస్వాములకు సేవ చేసుకునే అవకాశం దొరకడం ఇందూర్ స్వాములకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నామన్నారు, అయ్యప్ప ఆశీర్వాదం దేశ ప్రజలందరి పైన ఉండాలని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భారతదేశం ఉన్నత లక్ష్యాలను సాధించి ప్రపంచంలో అగ్రగామిగా నిలిచేవిదంగా అయ్యప్ప ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ రెడ్డి ఆగమయ్య గురుస్వామి, గంగరత్నం గురు స్వామి, రవిస్వామి, పార్శి రాజు స్వామి, శ్రీనివాస్ స్వామి, పాల్గొన్నారు.

## పోల్కంపేటలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే 100 శాతం కంప్లీట్

**- ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే సూపర్ చెక్కును ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గ్రామంలో కార్యదర్శి 100 శాతం పూర్తి చేసినట్లు అయిన వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సక్రమంగా చేశారా లేదా అని పరిశీలించామని పేర్కొన్నారు. ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించిన కార్యదర్శి అశ్వక్ ను ఆయన అభినందించారు.వీరి వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి అశ్వక్, పోతాయిపల్లి గ్రామ కార్యదర్శి సంగీత రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి పరిధిలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ను ఎమ్మార్వో శివప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా భోజనశాలను పరిశీలించి అక్కడ ఉన్న కూరగాయలను పరిశీలించారు. అనంతరం నిత్యవసర సరుకుల నిల్వలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు



## నిరుపేద యువతికి యూత్ ఫర్ యూనిటీ సభ్యుల సహకారం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామా నికి చెందిన గూడెంగారి సిద్ధవ్వ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, నిరుపేద కుటుంబం కావడంతో మృతురాలి కుమార్తె భవిత వివాహ సమయాని తీసుకునే వీలుగా గ్రామానికి చెందిన యూత్ ఫర్ యూనిటీ సభ్యులు గురువారం బ్యాంకులో 12,280 రూపాయలను ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులను గ్రామస్తుల అభినందించారు

## ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు తెలిపిన కామారెడ్డి జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్

**సూర్య,లింగంపేట్**



తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు ఎమ్మెల్సీ కవితను లింగం పేట్ మండలం ఐలాపూర్ గ్రావ ానికి చెందిన కామారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం హైదరాబాదులోని కవిత నివాసంలో కలిసి ఆమెకు పుష్పగుచ్చం అందచేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట గాంధారి మాజీ మార్కెట్ చైర్మన్ సత్యం ఉన్నారు

## ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పిటిసి

**సూర్య నాగిరెడ్డి పేట్**



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరము శుభాకాంక్షలు మండల మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి తెలిపారు. అనంతరం రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న రాజకీయాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఉన్నారు.